


# వెంటాడే పాట

**కొలువ మల్లయ్య**

"రావోయ్ బావ రా...నీ కోసమే చూస్తున్నా...గింతాలస్యమయితె ట్లనోయ్?...సరెగని చెల్లేది?"

వస్తున్న రాజరెడ్డి కెదురెళ్లి బస్సు దగ్గరకు తీసుకొస్తూ అన్నాడు నర్సింగరావు.

"అంత దూరం ఆడవాళ్ళెందుకు తియ్య లేనోయ్...చిన్న పిల్లలతోని కష్టమైతదని నేనే వద్దన్నా... అయినా నేనొస్తె చాలదా...? మీ చెల్లే కావన్నా...? గంత పక్షపాత మెందుకోయ్?" అని నవ్వుతూ బస్సెక్కాడు రాజరెడ్డి.

"సరే తియ్యి...మాటలైతె బాగనే నేర్చి నావు..." రాజరెడ్డితోని క్రిందున్న వాళ్ళను బస్సెక్కిస్తున్నాడు నర్సింగరావు.

"వస్తున్నవా తమ్మి...రా...పొద్దునాయె..." నర్సయ్య కెదురెళ్లి తీసుకొచ్చి బస్సెక్కించి, తాను ఎక్కాడు నర్సింగరావు.

"పెండ్లి పిల్లగాడు వెళ్ళిపోయిండానె అన్న" బస్సులో కూర్చుంటూ అన్నాడు నర్సయ్య.

"తమ్ముణ్ని, చెల్లెను తోడిచ్చి జీపుల పంపిచ్చిన మన కాలెప్పుడైనా అక్కడ సమలాగద్దని" అన్నాడు నర్సింగరావు.

"అందరెక్కినట్టే కదా...!" స్టీరింగ్ చేతి లోకి తీసుకుంటూ అన్నాడు డ్రైవర్.

"ఐదు గంటలకు బయలెల్లాలనుకుంటిమి...ఇక్కన్నే ఆరున్నరాయె...పన్నెండు గంటలకే పెండ్లి ముహూర్తముంది. ఓ గంటన్న ముందు జేరాలె... తొందరగ పోనియ్ బస్సు..." అన్నాడు నర్సింగరావు.

"నాదేం ఆల్సెంసార్...స్టార్ట్ చేసిన్నంటె విమానం సెయినట్టు పోవాలె బస్సు...గాల్లె తీసుక పోత..." అంటూ బస్సు స్టార్టు చేసాడు డ్రైవర్.

"గాల్లె తీసుకపోయి మమ్ముల గాల్లె కలుపకు... భూమ్మీదనే నడిపియ్యి బస్సును...శుభకార్యానికి పోతున్న బస్సు. కొంచెం సైలంగనే పోనియ్యి..." అన్నాడు నర్సింగరావు.

"మీకు భయమేం లేదు సార్" అని స్టీరింగ్ తిప్పాడు డ్రైవర్.

బస్సు కదిలింది. బస్సులో ఒకర్నొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటున్నారు. వరుసలు పెట్టి పిలుచుకుంటున్నారు. పరాచికాలాడుకుంటున్నారు. జోకులేసుకుంటున్నారు. నవ్వుతూ కేరింతలు కొడుతున్నారు. వాళ్ళందరి ముఖాల్లో ఆనందముంది. పెళ్ళికెళుతున్నామన్న సంబరముంది. నర్సింగరావు తమ్ముని పెళ్ళి బాగానే చేస్తున్నాడని ముచ్చటించుకుంటున్నారు.

"ఏమోయ్...అక్కడికి పోయెటాక సరిగడు సేనా?" అన్నాడు రాంరెడ్డి. నర్సింగరావు, రాంరెడ్డి బావ, బావమరుదుల వరుసతో పిలుచుకుంటారు.

"పొద్దున్న పూర్తిగెక్కలేదు. నీ కడుపు కొట్టుక పోతందా?...ఆకలి బాగైతందా?...కరీంనగర్ పోయెదాకాగలేవు...అక్కడందరికి టిఫిన్ తినిపిచ్చి టీ తాగిపిస్త" అన్నాడు నర్సింగరావు.

"సరె తియ్యి...నీ మాటమీన నమ్మకంతోని ఊకుంటన్న..."

వాతావరణం ఆహ్లాదకరంగా వుంది...బయట మంచి చల్లటిగాలి వీస్తూంది. ఉదయం పూట కావడంవల్ల రోడ్డు మీద ఎదురొచ్చే వాహనాల రద్దీ లేదు. అందువల్ల బస్సు వేగంగా పరుగిడుతూంది...కొందరు మాటల్లో పడ్డారు. కొందరు కునికిపాట్లు పడుతున్నారు.

"స్టీరియో ఆన్ చెయ్..." డ్రైవర్‌తో అన్నా

---

శ్రీనివాస్ ఇంట్లో దొంగ పడ్డాడు. దొంగను చూసిన శ్రీనివాస్ చుట్టం రామనాథం 'బాబ్బాబు... ఈ ఇంటి ఓనరు నేను కాను. నేనీ ఇంటాయన చుట్టం... నెల రోజుల నుంచీ ఇక్కడే వుంటున్నాను అంతే" అన్నాడు.

దొంగ రామనాథాన్ని వింతలా చూస్తూ... "అయితే నువ్వు నాకన్నా ముందే వీళ్ళను దోచేసుకున్నావన్నమాట" అంటూ గుద్దులురిమాడు.

—జయశ్రీ, మద్రాస్

రెవరో—'అలాగే' అంటూ స్టీరియో ఆన్ చేసాడు డ్రైవర్.

"లే...లే...లే...లే..లేలేలే నా రాజా..." పాట సాగుతోంది. కొందరి నిద్ర మత్తు వదిలింది. పాటల నెంజాయ్ చేస్తున్నారు. తర్వాత మరికొన్ని పాటలేసాడు...పాటలు వింటూ కొందరు మాట్లాడుతుంటే, కొందరు కళ్ళు మూస్తున్నారు. కొద్ది సేపయింతర్వాత కాసెట్ మార్చాడు డ్రైవర్.

"దొర ఏంటిదిరో? దొరతన మేంటిదిరో?
పొర మనది...పలుగు మనది...
దొర ఎవ్వడురా? దొరతన మేడిదిరా?..."

గద్దర్ కంఠం బస్సులో ప్రతిధ్వనిస్తోంది...ఆ పెళ్ళి బస్సులో ఉన్నవాళ్ళ హృదయాలన్నీ జల్లు మన్నాయి. నిద్రపోతున్న వాళ్ళ మత్తు దూరం కాగా సర్దుకు కూర్చున్నారు.

వాళ్ళ శరీరంలో రక్తం జల జలా ప్రవహిస్తోంది. నరాల్లోంచి విద్యుత్ ప్రవహిస్తున్నట్టుంది...ఆ పాట వింటుంటే తమకే తెలియని ఏదో భావం ముప్పిరిగొనగా గజిబిజిగా వుంది వాళ్ళకు.

ఆ బస్సులో మూడు రకాల మనుషులున్నారు.

ఓ మంత్రిగారు ప్రముఖ కార్ల ఫ్యాక్టరీ సందర్శించేందుకు వెళ్ళినప్పుడు ఆయన రాక సందర్భంగా కార్ల కంపెనీ యజమాని తమ కంపెనీ కారొకదాన్ని మంత్రికివ్వబోయాడు.

"ఛ.ఛ. అలా వుచితంగా తీసుకోవడం నాకు ఇష్టం లేదు. అది లంచం లాంటిది. నా పాలసీకే విరుద్ధం" అన్నాడు.

"ఐతే ఓ ఐదు రూపాయలు ఖరీదు చెల్లించి తీస్కోండి" అన్నాడు ఫ్యాక్టరీ యజమాని.

"అలా అన్నారు బావుంది. ఐతే ఇదుగో ఈ పది రూపాయలు తీసుకుని రెండు కార్లు మా ఇంటికి పంపండి" అన్నాడు నవ్వుతూ.

— పద్మశ్రీ (మాణిక్యారం)

ఆ పాటలోని దొరల్లా దొరతనం సాగించుకొని ఆ పాట లొచ్చింతర్వాత కుక్కిన పేనుల్లా మారిన దొరలూ, వాళ్ళ వర్గం వాళ్ళూ ఆ బస్సులో వున్నారు.

ఆ పాటలోని దొరల అణచివేతకు గురైన వాళ్ళు—తెలంగాణా గ్రామాలలో ఆ పాటలొచ్చింతర్వాత ప్రశ్నించడం నేర్చుకున్న వాళ్ళూ, వాళ్ళ వర్గం వాళ్ళూ ఆ బస్సులో వున్నారు.

ఆ పాటల పాటల వాళ్ళ ప్రభావం వల్ల అల్లకల్లోలమైన ఊళ్ళలో ఆటుపోట్లు ననుభవిస్తున్న వాళ్ళూ ఆ బస్సులో వున్నారు.

ఆ బస్సులోని వాళ్ళంతా అలాంటి పాటలు తెలంగాణా గ్రామాలలో కల్గిస్తున్న ప్రభావాన్ని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అనుభవిస్తున్న వాళ్ళే ఆ పాటలతో నష్టపోయిన వాళ్ళూ, లాభపడిన వాళ్ళూ, వాటి ప్రభావాన్ని నిత్య జీవితంలో అనుభవిస్తున్న వాళ్ళూ—ఆ పాటను వింటూ రకరకాల మనోభావాలకు గురవుతున్నారు.

ఆ పాట వాళ్ళకు వణుకు పుట్టిస్తుంది...ఆనందం కల్గిస్తుంది...ఆలోచింప జేస్తుంది...ఆవేశింప జేస్తుంది...

ఆ పాట వింటుంటే— ఆ బస్సులో వున్న కొందరికి—
తమ పూర్వ వైభవం జ్ఞాపకం వస్తుంది... తమ తాతలు, తండ్రులు, తమ వాళ్ళు గ్రామాల్లో సాగించుకున్న తీరు... తమ మాట కెదురే చెప్పని


లైసెన్స్ నెం. యుబిడి.596 ఎ.పి    ఫోన్: 73716

# ది దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నెం.హెచ్ 953

రాజారంగయ్యప్పారావు వీధి, విజయవాడ - 1

ది. 30-9-91వ తేదీ నాటికి బ్యాంకు యొక్క ఆర్థిక వివరములు

(రూపాయలు లక్షలలో)

| | | | | | |
|---|---|---|---|---|---|
| అధీకృత పెట్టుబడి | : 20.00 | డిపాజిట్లు | : | 309.21 |
| చెల్లింపుల పెట్టుబడి (Paidup Capital) | : 16.14 | ఋణాలు & అడ్వాన్సులు | : | 284.62 |
| | | 1990-91 సం.పు గడించిన లాభం | : | 5.61 |
| రిజర్వ్ ఫండ్ | : 12.65 | 1989-90 సం.పు ఆడిట్ క్లాసిఫికేషన్ | : | "ఎ" |

* ఇన్స్యూర్డ్ బ్యాంకు: బ్యాంకింగ్ వ్యాపారమును నిర్వహించుటకు గాను ఆర్.బి.ఐ. వారి ఆమోదము పొందినది.

* విద్యాధరపురం వద్ద త్వరలో బ్రాంచీ ప్రారంభించబడును   * లాకర్ సౌకర్యం కలదు

* అన్ని డిపాజిట్లపైన వాణిజ్య బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీ రేటును ఇస్తున్న బ్యాంకు

డిపాజిట్లపై వడ్డీ రేటు

| 46 రోజుల నుండి 12 నెలలకు తక్కువ కాలానికి | ఒక సంవత్సరం నుండి 36 నెలలకు తక్కువ కాలానికి | 36 నెలలు మరియు ఆ పైన |
|---|---|---|
| 12% | 13% | 13.5% |

కమిటీ సభ్యులు

| | | | | |
|---|---|---|---|---|
| 1. శ్రీ ఎం.వి.సుబ్బారావు | అధ్యక్షులు | 7. శ్రీ ఎం.ఎ.కుద్దూస్ | డైరెక్టరు |
| 2. శ్రీ బి.కె.సింహాచలం | ఉపాధ్యక్షులు | 8. శ్రీ కె.ప్రభాకర్ రావు | డైరెక్టరు |
| 3. శ్రీ పి హెచ్.అప్పల నరసయ్య | డైరెక్టరు | 9. శ్రీ ఆర్.సి.దాస్ | డైరెక్టరు |
| 4. శ్రీ టి.కె.విజయకుమార్ | డైరెక్టరు | 10. శ్రీ ఎస్. శ్రీనివాసరావు | డైరెక్టరు |
| 5. శ్రీ డి.అప్పారావు | డైరెక్టరు | 11. శ్రీ ఎం.శీలాప్రసాద్ | డైరెక్టరు |
| 6. శ్రీ బి. హరిశంకరరావు | డైరెక్టరు | 12. శ్రీ అబ్దుల్ రహీం | డైరెక్టరు |

శ్రీ వి.వి.జి.కె.శర్మ ఇన్‌ఛార్జి సెక్రటరీ

జనాలు... బానిసల్లా అణిగిమణిగి వున్న జనాలు. గడీలు... లోగిల్లు... దొరతనాలు. 'అయ్యా బాంచెన్' బతుకుగాళ్ళు. అన్నీ జ్ఞాపకం వస్తున్నాయి. ఈ పాటలొచ్చింతర్వాత పాలేర్లుగా, బానిసోల్లుగా బతికిన వాళ్ళే ఎదురు తిరగడం- తమ అధికారం చేజారి పోవడం, తాము కుక్కివ పేన్లుగా మారినట్టయిపోవడం జ్ఞాపకం వచ్చి తమలో తామే పండ్లు నూరుకుంటున్నారు.

ఆ పాట వింటుంటే బస్సులోని మరికొందరికి-

తమవాళ్ళు అవ్వబాంచెను, అయ్య బాంచెనవి బతకడం, దొరలతో, పటేండ్లతో రారా పోరా అనే తప్ప పిలువ బడక పోవడం... దొరల పాదాల క్రింద నలిగిపోవడం... తీవ్రమైన అణచివేత... స్త్రీలపై లైంగిక దోపిడి... కొందరికి బడికెళ్ళడానికి కూడా దొర అనుమతే అవసరం కావడం... జ్ఞాపకం వస్తున్నాయి... ఈ పాటలు, పాటల వాళ్ళు తెలంగాణా గ్రామాల్లోకి వచ్చింతర్వాత తమ బతుకుల్లో ఎంతో కొంత మార్పు రావడం మదిలో మెదిలి ఆ పాట వాళ్ళ చెవులకు శ్రావ్యంగా వినబడతూంది. తారకమంత్రంలా చెవులకు సోకుతూంది. వాళ్ళకా పాట వింటుంటే ఆనందమే కల్గుతూంది.

ఇంకొందరి కాపాట వింటుంటే—

ఆ పాటలొచ్చింతర్వాత ఊళ్ళలో అలజడి, అల్లకల్లోలం లాంటి దేర్పడడం-పోలీసుల బూట్ల టకటకలు- తుపాకీ మోతలు- ఇద్దరి మధ్యే సామాన్య ప్రజలు నలిగిపోవడం- ఏ వర్గంతో సంబంధం లేకున్నా శిక్షలకు గురికావడం. అన్నీ... అన్నీ... జ్ఞాపకం వచ్చి వాటి వల్ల మంచే జరుగుతందో - చెడ్డే జరుగుతుందో తమకే తెలియక వెన్నుపూసలో వణుకు పుట్టుకొస్తూంది. నరాల్లోంచిన రక్తం చిమ్ముకొస్తున్నట్టనిపిస్తుంది.

'ఈ పాటలొచ్చిం తర్వాత ఊళ్ళన్ని బెగ్గం పాడయ్యాయి.'


'ఊళ్ళకు వెలుగొచ్చింది...'

'తెలంగాణ గ్రామాల్లో ఎక్కడ చూసినా ఇవే పాటులు...'

'గాలిలా, చాపకింది నీరులా జనాల్లో వ్యాపించాయి...'

ఆ పాట వింటూ తమలో తామే రకరకాలుగా అనుకుంటున్నారు. కొద్ది క్షణాల్లో ఆ పాట వాళ్ళలో ఎన్నో ఆలోచనలను రేకెత్తించింది. ఎంతో జీవితాన్ని జ్ఞాపకం చేసుకునేలా చేసింది. ఎంతో మానసిక వత్తిడికి గురి చేసింది.

ఆ పాట ఇంకా సాగుతూనే వుంది.




"పెళ్ళికి పోవుకుంట గీ పాటలేంది...? బంద్ జెయ్యి..." కొంచెం కోపంగా అన్నాడు మోహన్‌రావ్.

"డ్రైవర్ సాబ్ పాట బందు సెయ్యి..." అన్నాడు రాటిరెడ్డి.

"ఎందుకు బందుజెయ్యాలె. ఉండనియ్యండి..." అని హుషారుగా బస్సు నడిపిస్తున్నాడు డ్రైవర్.

"గీ పాటలే ఉన్నయా నీ దగ్గర...?" లేచి డ్రైవర్ దగ్గరి కెళ్ళి అన్నాడు మోహన్‌రావ్.

"నా దగ్గెరన్ని క్యాసెట్లున్నయి సార్. దేవుని పాటల క్యాసెట్లున్నయి. లవ్వు పాటలయున్నయి. ఇగో గివ్విగూడున్నయి... నాకైతె అన్నిటికంటె గివ్వే మంచిగని పిత్తయి..." అన్నాడు డ్రైవర్. 'వీడుగూడ వాళ్ళోడే...' తనలో తానను కున్నాడు మోహన్ రావ్... "లోపలేసి తోమితె గప్పుడేర్పడుతది. పెండ్లికి పోవుకుంట గీపాటలెయ్యద్దు..." అని తానే స్విచ్ ఆఫ్ చేసాడు మోహన్‌రావు.

డ్రైవర్ అతన్ని కోపంగా చూసి బస్సు నడుపుతున్నాడు. ఏదో అనబోయిన డ్రైవర్‌ను.

"పోనియ్‌లే... ఇప్పుడు పాటలొద్దు. బస్సు తొందరగ పోనియ్యి..." అని ఆపేసాడు నర్సింగరావు.

"గీ పార్టోల్ల పాటలకు రష్యాలనే కాలం చెల్లింది..."

"కని ఇక్కడ వీటికే కాలముంది..."

ఆ బస్సులో వున్న వాళ్ళు ఉద్యోగ రీత్యా ఒకరికొకరు తెలిసిన వారే అయినా, మిత్రులే అయినా సమయం వచ్చే సరికి తమ తమ వర్గ స్వభావాలను వెల్లడిస్తున్నారు.

పెళ్ళి బస్సులో రాజకీయ చర్చ ప్రారంభమవడం గమనించిన నర్సింగరావు

"సరదాగ మాట్లాడుకోవాలెగని గీ రాజకీయాలెందుకు...? కాలం మంచిగ లేదు. కరీంనగరొచ్చేసింది. టీ తాగిపిస్త" అని ఓ హోటల్ దగ్గర బస్సాపమన్నాడు.

అందరూ టిఫెన్ తిని, టీ తాగి బస్సెక్కారు.

డ్రైవర్ హుషారుగా ఈల వేస్తూ బస్సు స్టార్టు చేశాడు. బస్సు గమ్యస్థానం వైపుపరుగులు తీస్తోంది. బస్సులో వున్న వాళ్ళు మాటల్లో పడినా ఆ పాట వాళ్ళను వెంటాడుతూనే వుంది. ఆ పాటలోని భావం, కంఠం వాళ్ళను నిలదీస్తోంది. కొందరి కానందాన్నిస్తూ, మరి కొందరి కాందోళన కలిగిస్తూ, ఇంకొందరిలో అలజడిని సృష్టిస్తూ గాలితో పాటు వాళ్ళందర్నీ వెంటాడుతోందా పాట.

